మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మార్చి 29 : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ విందులని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రంలోని హుస్సేనియా మదర్సాలో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఐదు లక్షల రూపాయలతో ఖబ్రస్తాన్ ప్రహరీ, ఐదు లక్షలతో స్టోర్‌రూమ్ నిర్మాణానికి సంబంధించిన మంజూరు కాపీని ఖబ్రస్తాన్, ఈద్గాహ్ కమిటీ వారికి అందజేశారు.

ముస్లింలకు ముందస్తుగా ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ లాల్‌బహదూర్, ఈద్గాహ్, ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

తాసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 29 : బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించి తక్షణమే పనులు పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తాసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. అనాజిపురం – రావిపహాడ్, బస్వాపురంలో ఉసిల్లవాగు మధ్య, ముత్తిరెడ్డిగూడెంలో బస్వాపురం కాల్వపై బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి చెరువు ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, అనాజిపురం చెరువును నింపాలని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేసి, రైతు భరోసా ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తాసీల్దార్ కళ్యాణ్‌కు వినతి పత్రం అందజేశారు.

కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, ఎల్లయ్య, వెంకటేశ్, యాదగిరి, బాలనర్సింహ, ఆంజనేయులు, కృష్ణ, మల్లేశం, చంద్రయ్య, దానయ్య, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలి

- సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఆలేరు టౌన్, మార్చి 29 : పట్టణంలోని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, మొరిగాడి రమేశ్, జూకంటి పౌల్, గనగాని మల్లేశ్, వడ్డె మాన్ బాలరాజు, మొరిగాడి మహేశ్, పరశు రాములు, సిద్ధులు, రాజు, దాసు, ప్రసాద్, స్వరూప, చంద్రకళ, అంజమ్మ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి : సీపీఎం

తాసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం, మార్చి 29 : మండలంలో అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి పాండు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా అర్హులకు రేషన్ కార్డులు అందించాలని కోరుతూ తాసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ శోభారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో సంవత్సరం గడిపిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు కూడా అందించలేకపోయిందన్నారు. మండలంలో సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి శామీర్‌పేట చెరువును రిజ్వాయర్‌గా మార్చాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, నాయకులు బ్రహ్మచారి, పున్నమ్మ, లక్ష్మయ్య, యాదగిరి, సత్యనారాయణ, దేవేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సునీత, రేణుక, లక్ష్మి పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

సూర్యాపేటటౌన్, మార్చి 29 : పట్టణంలోని 45వ వార్డులో 100మంది నిరపేద ముస్లిం కుటుంబాలకు ఆ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్ శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, మిర్యాల కృష్ణమూర్తి, బజ్జూరి శ్రీను, మీలా వంశీ, ఉల్లి రామాచారి, రసూల్, కుక్కడపు భిక్షం, సందీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★ఉగాది ఆఫర్: ప్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	తొలుపునూరి : 9182777638

సూర్యాపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

- అధ్యక్షుడిగా లింగయ్య ఎన్నిక
- నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటలీగల్, మార్చి 29 : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు పోటాపోటీగా జరగ్గా అధ్యక్షుడిగా కొంపెల్లి లింగయ్య 25ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. అధ్యక్ష పదవి పోటీలో ఉన్న కొంపెల్లి లింగయ్యకు 95ఓట్లు రాగా సమీప అభ్యర్థి నూకల సుదర్శన్‌రెడ్డికి 70ఓట్లు వచ్చాయి. అలాగే ఉపాధ్యక్షులుగా గుంటూరు మధు 14ఓట్ల మేజార్టీతో, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రాజు 13ఓట్లు, జాయింట్ సెక్రటరీగా డి.చిన్న వీర ప్రసాద్ 39ఓట్లు, కోశాధికారిగా ఎండీ.లతీఫ్ 22ఓట్లు, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా డి.వీరేశ్‌కుమార్ 10ఓట్ల మేజార్టీతో గెలుపొందగా గ్రంథాలయ కార్యదర్శిగా ఆర్.యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జె.శ్రీనాథ్‌యాదవ్, కె.సరిత, ఎం.లక్ష్మణ్, కె.చంద్రకాంత్, ఎ.సందీప్‌కుమార్ గెలుపొందగా ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గం కోర్టు నుంచి భారీ ర్యాలీగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లి మాజీ మంత్రిని కలిసి ఆనందం వ్యక్తం చేశారు. దీంతో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్ న్యాయవాదులు నల్లగుంట్ల అయోధ్య, గొండ్రాల అశోక్, తలమల్ల హసేన్, నాతి సవిందర్, డపుకు మల్లయ్య, మీలా రమేశ్, కాకి రాంరెడ్డిని అభినందించారు. నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీను, మోదుగు వెంకట్‌రెడ్డి, జిలకర చంద్రమౌళి, డపుకు వంశి, ఉట్కూరి సైదులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : బీఆర్ఎస్

పాలకవీడు, మార్చి 29 : నియోజకవర్గ పర్యటనకు విచ్చేస్తున్న సీఎం రేవంత్.. పాలకవీడు మండల సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదని, మంత్రి ఉత్తమ్ ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పి తూతూ మంత్రంగా శంకుస్థాపన చేశారే తప్ప నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్ర నిర్మాణం హామీగానే మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తలపెట్టిన జాన్‌పహాడ్ లిఫ్టు పనులు పూర్తిగా గాలికి వదిలేశారని, బెట్టెతండా లిఫ్టు పనుల ఊసే లేదన్నారు. గుడుగుంట్లపాలెంలో బీసీ బాలికల పాఠశాల నిర్మాణం చేపట్టాలని, మండల కేంద్రంలో ఎస్టీ విద్యార్థులకు వసతి గృహం నిర్మించాలని కోరారు. ఈ సమస్యలను సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి వాటి అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు యారెడ్ల సత్యనారాయణరెడ్డి, తాటికొండ వెంకట్‌రెడ్డి, పసుపులేటి సైదులు, భూక్యా రవినాయక్ , బోయబోయిన భిక్షం, మంద నాగయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న మిర్యాల ఆలయ భూముల వేలం

నూతనకల్, మార్చి 29 : ఏప్రిల్ 2న మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయ భూములను 2025-26 సంవత్సరానికి గాను దేవాలయ ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ కుశలవ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 102 ఎకరాల దేవాలయ భూమిని ఒక ఏడాది పాటు కౌలుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.లక్షను నగదు గానీ, డీడీ రూపంలో గానీ డిపాజిట్ చేయాలని సూచించారు.

బైక్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

కోదాడ రూరల్, మార్చి 29 : పట్టణ చేపల మార్కెట్ వద్ద శనివారం బైక్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెర్వుకట్ట బజారుకు చెందిన వి.నాగమణి శనివారం చేపల మార్కెట్ సమీపంలో రోడ్డు దాటుతుండగా రామాలయం నుంచి పోలీసుస్టేషన్ వైపునకు వస్తున్న బైకు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో నాగమణికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి : శ్రీనివాస్‌రావు

కోదాడ రూరల్, మార్చి 29 : సహకార సంఘ సభ్యులు రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని మండల పరిధిలోని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు అన్నారు. సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లాకర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, ఇన్‌చార్జి కార్యదర్శి ఎస్‌కే మౌలాలి, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి : సీపీఐ

అర్వపల్లి, మార్చి 29 : చత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ జాజిరెడ్డిగూడెంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ శనివారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోలెబోయిన పెద్ద లింగయ్య, గ్రామ కార్యదర్శి వాడకల బయన్న, పోలెబోయిన మధుకర్, సురేశ్, విజయ్, గోపయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కోరుతూ వచ్చే నెల 8న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం ప్రజాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ముండ్లమల్లయ్య, కిష్టయ్య, సోమయ్య, మహేందర్, సందీప్, నాగమల్లు, మహేశ్ ఉన్నారు.

హామీలను అమలు చేయాలి : హుస్సేన్

మాట్లాడుతున్న పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 29 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు, రుణాలు, 500బోనస్, రైతు భరోసా వంటి తదితర హామీలను నెరవేర్చాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీతారాంపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజన, బీసీ వెనకబడిన వర్గాల పేదలకు కనీసం 200గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో షేక్ ఖాసీం, చందా భిక్షం, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, చింతకుంట్ల వీరయ్య తదితరులున్నారు.

దేశ అభివృద్ధిలో యువత పాత్ర గణనీయం : ప్రిన్సిపాల్ రామారావు



ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రిన్సిపాల్ రామారావు

గరిడేపల్లి, మార్చి 29 : దేశ అభివృద్ధిలో యువత పాత్ర గణనీయమైందని హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావు అన్నారు. మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం -1 ఆధ్వర్యంలో గత 7రోజులుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను శనివారం ఆయన సందర్శించి కొనియాడారు. గ్రామంలోని వీధుల్లో విద్యార్థులు చేసిన పారిశుధ్య పనులు, డ్రైనేజీ పూడిక తీత, బ్లీచింగ్ పిచికారీ, కంపచెట్ల తొలగింపు, డ్రగ్స్‌పై అవగాహన వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. సేవ చేయడాన్ని విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకుంటే భవిష్యత్‌కు పునాది వేసుకోవచ్చన్నారు. అనంతరం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.నాగార్జున, ఎస్.బాలరాజు, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నాగమణి, అధ్యాపకులు నాగేశ్, బి.సైదానాయక్, వలంటీర్లు పాల్గొన్నారు.

దొండపాడు వాసికి రాష్ట్రస్థాయి అవార్డు

రాష్ట్ర స్థాయి అవార్డు అందుకుంటున్న చారుగుండ్ల రాజశేఖర్

చింతలపాలెం, మార్చి 29 : మండలంలోని దొండపాడు వాసి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగుండ్ల రాజశేఖర్ రాష్ట్ర అవార్డుకు ఎంపికయ్యారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ ఆడిటోరియంలో శనివారం సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈయనకు అవార్డు ప్రదానం చేశారు. ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాజశేఖర్ విజయీభవ పేరిట 5 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించినందుకు గానూ సంకల్ప ఎక్సలెన్స్ అవార్డు దక్కినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాకులు గుండ్ర రాజీ, సెక్రటరీ రామలింగారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ ఉమా కాంతరెడ్డి, భార్గవి తదితరులు పాల్గొన్నారు. అవార్డు దక్కినందుకు గానూ పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి నరేశ్, అధ్యక్షుడు రమేశ్, సత్యనారాయణ, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కిట్లు రాజశేఖర్‌ను అభినందించారు.

ఉపాధి హామీ కూలీల శ్రమను దోచుకుంటున్న కేంద్రం : ధనుంజయనాయుడు

గరిడేపల్లి, మార్చి 29 : ఉపాధి హామీ కూలీల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోచుకుంటున్నదని వ్యవసాయ కార్మిక సంఘం నేత దూళిపాళ ధనుంజయనాయుడు ఆరోపించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో శనివారం ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కూలీలకు రూ.700కూలీ, 200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యావరస వస్తువుల ధరలు పెరిగి ప్రజలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెరిగిన ధరలను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్, బెక్కం నాగయ్య, పిట్టల సైదులు, మట్టమ్మ, రత్తమ్మ, ముత్యాలమ్మ తదితరులున్నారు.

చిప్ డిజైన్‌పై విద్యార్థులకు అవగాహన

చిప్ డిజైన్‌పై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, మార్చి 29 : జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులకు పూర్వ విద్యార్థి కె.శ్రీనివాస్‌రెడ్డి చిప్ డిజైన్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిప్ డిజైన్ తయారీ విధానం పరిశ్రమల్లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వీఎల్ఎస్ఐలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ముత్యంరాజు మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థి గొప్ప స్థాయికి వచ్చినందుకు ఆనందంగా ఉందని, శ్రీనివాస్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగం అధ్యాపకులు నాగరాజు, డాక్టర్ నాగేశ్వర్‌రావు, బాలయ్య, సరిత, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

లారీ బ్రేక్‌లు ఫెయిలై.. కారుకు ఢీ

- వరుసగా ఐదు కార్లు ధ్వంసం

ప్రమాదంలో ధ్వంసమైన కారు

చౌటుప్పల్, మార్చి 29 : పట్టణంలోని 65వ జాతీయ రహదారిపై శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న లారీ బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో ఆదుపు తప్పి ముందు వెళ్తున్న కారును ఢీకొట్టింది. దాంతో మరో నాలుగు కార్లు ఒకదానికొకటి వరుసగా ఢీకొన్నాయి. 5కార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాలేదు. ప్రమాదంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. తెల్లారితే ఉగాది, మరుసటి రోజు రంజాన్ పండుగ ఉండడంతో 65వ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసింది. ఈ రెండు రోజులు స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉండటంతో పట్టణవాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. దాంతో జాతీయ రహదారిపై వాహనాలు బారులుదీరాయి.

బీసీల పోరుగర్జనను విజయవంతం చేయాలి : రాంప్రభు

పోరుగర్జన సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి, మార్చి 29 : ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే బీసీ పోరుగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో శనివారం ఆ సంఘం నాయకులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని, లేని పక్షంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు కొత్తగట్టు మల్లయ్య, బ్రహ్మం, యాదగిరి, సోమయ్య, భిక్షం, శ్యామ్, మహేశ్ పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : బీసీల 42శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న ఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిగే బీసీ పోరుగర్జన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నరసింహ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బీసీ పోరు గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు, జిల్లా నాయకులు దాసరి వెంకన్న, యలగందుల సుదర్శన్, బండపల్లి శ్రీనివాస్, కొడి లింగయ్య, బత్తుల దశరథ, పున్న వెంకన్న, దోరెపల్లి రవి, యలగందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి : సైదులు

సమావేశంలో మాట్లాడుతున్న గడిపాటి సైదులు

తుంగతుర్తి, మార్చి 29 : పాలకవర్గం, రైతుల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన మహాజన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 24 నుంచి మార్చి 25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8.17కోట్ల లావాదేవీలు నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు రూ.55.30కోట్లు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 10వేల బస్తాల యూరియా రైతులకు అందించినట్లు పేర్కొన్నారు. 596 బస్తాల యూరియా సొసైటీలో నిల్వ ఉందన్నారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎండీ మజీద్, పెండెం యాదగిరి, భిక్షంరెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేశ్, ఉమేశ్ పాల్గొన్నారు.

గుండెపంగుకు జాతీయ పురస్కారం

ప్రశంసా పత్రాన్ని సినీ హాస్యనటుడు బాబు మోహన్ చేతులమీదుగా అందుకుంటున్న రమేశ్

కోదాడ/కోదాడ రూరల్, మార్చి 29 : పట్టణానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గుండెపంగు రమేశ్‌కు జాతీయ పురస్కారం వరించింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ సంస్థ ద్వారా విశిష్ట సేవలు అందించినందుకు గాను రమేశ్‌కు శనివారం హైదరా